ఆలయాలపై ప్రభుత్వ పెత్తనమేల?

- ఆదాయం వస్తున్నా.. వసతులు సున్నా
- భక్తుల కానుకల ద్వారానే మొత్తం నిర్వహణ
- అయినా సర్కారు అజమాయిషీపై విమర్శలు

హైదరాబాద్, జూలై 16(నమస్తేతెలంగాణ): ఆధ్యాత్మిక కేంద్రాలుగా విలసిల్లాల్సిన ఆలయాలు, ప్రభుత్వ విధానాల ద్వారా వ్యాపార కేంద్రాలుగా మారాయనే విమర్శలు వస్తున్నాయి. ఆలయాలకు వస్తున్న ఆదాయం కొండంత అయితే వాటికి ఖర్చుచేస్తున్నది గోరంతేనని, అయినా ఆలయాల నిర్వహణ, వాటి ఆస్తులపై ప్రభుత్వ అజమాయిషీ ఏమిటన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రాష్ట్రంలోని గుడులకు ప్రభుత్వసాయం ఏమీ లేకపోగా, వాటి ఆదాయంతోనే అర్చకులు, ఉద్యోగులకు వేతనాలిస్తున్నారు. కొంత మొత్తాన్ని కామన్ గుడ్ ఫండ్ పేరిట సేకరించి అరకొరగా ఆలయాల అభివృద్ధికి వినియోగిస్తున్నారు.

ఆదాయం ఉంటేనే ఆదరణ

రాష్ట్రంలో 1959లో దేవాదాయ చట్టాన్ని ప్రవేశపెట్టినప్పటినుంచి కమిషనర్ ఆధ్వర్యంలో ప్రభుత్వాలు ఆలయాల ఆదాయ వ్యయాలను పర్యవేక్షించడం మొదలుపెట్టాయి. 1987లో ఈ చట్టాన్ని మరింత బలోపేతం చేస్తూ ఆలయాలను పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకున్నది. ట్రస్టీలు ఉన్నా ఆదాయ, వ్యయాలు, ఆస్తులపై ప్రభుత్వానిదే పూర్తిస్థాయి పెత్తనం. ఆదాయం లేని వాటిని పట్టించుకోకుండా ఉన్న ఆలయాలనే నిర్వహిస్తూ వాటిని వ్యాపార కేంద్రాలుగా మార్చారన్న వాదనలున్నాయి. ఈ విధానంతో చారిత్రక ప్రాధాన్యంగల అనేక పురాతన ఆలయాలు ఆదాయం లేక నిరాదరణకు గురై కనుమరుగవుతున్నాయి. భక్తులు ఇచ్చిన మాన్యాలు కబ్జా అవుతున్నా పట్టించుకున్న నాథుడే లేకుండా పోయాడు. కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా ఆలయాల ఆస్తుల పరిరక్షణపై ప్రభుత్వాలు పట్టింపులేకుండా వ్యవహరిస్తున్నాయి. ఆలయాల ఆదాయాన్ని ధార్మిక ప్రచారం, ధర్మ పరిరక్షణ, సంప్రదాయాల పునరుజ్జీవం, ఆచార వ్యవహారాల ఉనికిని కాపాడేందుకు వెచ్చించాల్సి ఉన్నా ఇవేవీ చేయకుండా మౌలిక సదుపాయాల పేరుతో అరకొర సౌకర్యాలు కల్పించి చేతులు దులుపుకోవడం పరిపాటిగా మారింది.

అభివృద్ధి పేరిట వ్యాపారం

అభివృద్ధి పనుల పేరిట ఆలయాలను వ్యాపార కేంద్రాలుగా మార్చి ప్రతిదానికీ ధర నిర్ధారించి భక్తుల నుంచే వసూలు చేస్తున్నారు. చెప్పుల స్టాండు, మొబైల్ ఫోన్లు, లగేజీ కౌంటర్లు, పార్కింగ్ ఫీజు, కొబ్బరికాయ టిక్కెట్, వివిధ పూజల టిక్కెట్లు, ప్రత్యేక, వీఐపీ దర్శనాలను వేలం ద్వారా కాంట్రాక్టర్లకు అప్పగిస్తున్నారు. చివరికి ప్రసాదాన్ని కూడా ప్యాక్‌చేసి విక్రయిస్తున్నారు. అర్చకులకు వేతనాలు నిర్ణయించి ఎంతోకాలంగా పనిచేస్తున్న పూజారులను కూడా బదిలీ చేసే కొత్త సంప్రదాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వేములవాడ లాంటి ఆలయాలకు కోట్లాది రూపాయల ఆదాయం వస్తున్నా భక్తుల కోసం కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. గోశాలల్లో గోవుల పోషణ పట్టించుకున్న నాథుడు లేడు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకుండా, ధర్మ పరిరక్షణ కార్యక్రమాలు చేపట్టకుండా, ఆలయ ఆస్తులను కాపాడకుండా, ఆలయాలను అభివృద్ధి చేయకుండా ప్రభుత్వం కేవలం పెత్తనం మాత్రమే చేస్తున్నదని భక్తులు విమర్శిస్తున్నారు. ఇవన్నీ చాలవన్నట్టు కేంద్రం ఏటా ఆలయాలకు ఐటీ నోటీసులు పంపుతూ ఆదాయ పన్ను వసూలు చేస్తుండడం విశేషం.

అర్చక ఉద్యోగుల బదిలీలు నిలిపివేయాలి : జేఏసీ నేతలు

అర్చక ఉద్యోగుల బదిలీలు వెంటనే నిలిపివేయాలని దేవాలయ అర్చక ఉద్యోగుల జేఏసీ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. ఈ మేరకు జేఏసీ నేతలు పరాశరం రవీంద్రాచార్యులు, అగ్నిహోత్రం చంద్రశేఖర శర్మ మంగళవారం దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. తమ విజ్ఞప్తిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, అర్చకుల బదిలీలు నిలిపివేస్తామని హామీ ఇచ్చినట్టు జేఏసీ నేతలు తెలిపారు. అంతకుముందు అర్చక సంఘం నేతలు మంత్రికి వేద ఆశీర్వచనం అందించారు.

వేతనాల కోసం భగీరథ కార్మికుల ఆందోళన

- ఎల్‌అండ్‌టీ అధికారుల నిర్బంధం
- నిలిచిన తాగునీటి సరఫరా

దమ్మాయిగూడెంలో నిరసన తెలుపుతున్న మిషన్ భగీరథ కార్మికులు

తిరుమలాయపాలెం, జూలై 16 : వేతనాల కోసం మిషన్ భగీరథ కార్మికులు ఆందోళనకు దిగారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెంలో మంగళవారం మిషన్ భగీరథ కార్యాలయం వద్ద కార్మికులు బైఠాయించారు. ఏజెన్సీ కంపెనీ ఎల్‌అండ్‌టీ వారు నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. అక్కడికి వచ్చిన ఎల్‌అండ్‌టీ కంపెనీ జిల్లా మేనేజర్ ఎల్‌కే రెడ్డి, ఇద్దరు అధికారులను కార్యాలయ ఆవరణలో నిర్బంధించారు. కార్మికులకు ప్రభుత్వం నెలకు రూ.19 వేల జీతం ఇస్తుంటే ఎల్‌అండ్‌టీ కంపెనీ, అధికారులు కుమ్మక్కై రూ.13 వేలు మాత్రమే ఇస్తున్నారని వాపోయారు. జీతాల చెల్లింపుపై స్పష్టమైన హామీ ఇవ్వాలని మేనేజర్‌ను నిలదీశారు. ప్రభుత్వం నుంచి కంపెనీకి బిల్లులు వచ్చేవరకు స్పష్టత ఇవ్వలేమని మేనేజర్ వారికి తెలిపారు. దీంతో వేతనాలు ఇచ్చేవరకు విధులను బహిష్కరిస్తామని వారు ప్రకటించారు. విషయం తెలుసుకున్న తిరుమలాయపాలెం ఎస్సై గిరిధర్‌రెడ్డి సిబ్బందితో అక్కడికి చేరుకొని కార్మికులతో మాట్లాడటంతో మేనేజర్, అధికారులను వదిలేశారు. మిషన్ భగీరథ కార్మికులు విధులను బహిష్కరించడంతో మండలంలో తాగునీటి సరఫరా నిలిచిపోయింది.

అమ్మను కొట్టి గెంటేశారు

- భిక్షాటన చేస్తున్న వృద్ధురాలు
- మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలో ఘటన

గాడెపల్లి నర్సమ్మ

గార్ల, జూలై 16: కట్టుకున్న తోడు కాలం చేయగా.. కన్న కొడుకులు కాదు పొమ్మన్నారు. కనిపించిన మమకారాన్ని మరిచి కొట్టి ఇంటి నుంచి గెంటేశారు. ఒంటిమీదున్న నగలు, ఉన్న భూమిని లాక్కొని కట్టుబట్టలతో వెళ్లగొట్టారు. ఇప్పటిదాకా.. ఊర్లో ఆత్మగౌరవంతో బతికిన ఆ వృద్ధురాలు.. నేడు దిక్కుతోచని స్థితిలో యాచిస్తూ పొట్టపోసుకుంటున్నది. కొడుకులు, కోడండ్లు ఉన్నా ఒంటరైంది. ఆస్తిపాస్తులున్నా నిలువనీడ కరువైంది. అందరూ ఉన్న అనాథగా మిగిలిపోయానని, తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నది మహబూబాబాద్ జిల్లా గార్ల మండల కేంద్రంలోని జెండాల బజార్‌కు చెందిన గాడెపల్లి నర్సమ్మ(78). గాడెపల్లి రామయ్య-నర్సమ్మ దంపతులకు ముగ్గురు కొడుకులు శ్రీను, రాజేశ్, కృష్ణ ఉన్నారు. వారిని చదివించి అందరికీ పెండ్లిళ్లు చేశారు. తండ్రి రామయ్య మృతి చెందగా.. తల్లి నర్సమ్మ ఒంటరైంది. వృద్ధాప్యంలో ఉన్న నర్సమ్మ బాగోగులు చూసుకోవాల్సిన ముగ్గురు కొడుకులు.. ఆమెను కొట్టి బంగారు నగలు లాక్కొని ఇంటి ఉంచి వెళ్లగొట్టారు. దిక్కుతోచని స్థితిలో నర్సమ్మ గార్ల పట్టణంలో భిక్షాటన చేస్తూ కడుపు నింపుకొంటున్నది. ఈ సందర్భంగా నర్సమ్మ మాట్లాడుతూ.. మూడు ఎకరాల భూమిని ముగ్గురు కొడుకులు పంచుకున్నారని, నెలకు ఒక కొడుకు తన పోషణ చూడాలని గతంలో పెద్ద మనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టగా అందరూ ఒప్పుకొన్నారని తెలిపింది. రెండో కుమారుడు రాజేశ్ తన బంగారు ఆభరణాలు తీసుకుని కొట్టి బయటకు పంపించినట్టు కన్నీరుమున్నీరైంది. తనకు ఉన్న ఒక్క గదిని కూడా కూల్చేశారని, తనకు న్యాయం చేయాలని పోలీసులను వేడుకుంటున్నది.

మనుమడే మట్టుబెట్టాడు

జల్సాలకు డబ్బు లివ్వనందుకు అమ్మమ్మ హత్య

రాంబాయమ్మ (ఫైల్)

మామిళ్లగూడెం, జూలై 16: అల్లారుముద్దుగా పెంచుకున్న పాపానికి అమ్మమ్మనే హతమార్చాడు ఓ మనుమడు. జల్సాలకు డబ్బులు ఇవ్వలేదన్న కోపంతో మట్టుబెట్టాడు. ఈ ఘటన ఖమ్మంలో మంగళవారం వెలుగుచూసింది. పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం రోటరీనగర్‌కు చెందిన అమరబోయిన రాంబాయమ్మ (80), విశ్వనాథం దంపతులకు ఇద్దరు కొడుకులు, ముగ్గురు కుమార్తెలు. ఉపాధి నిమిత్తం కొడుకులు వేర్వేరు ప్రాంతాల్లో నివాసం ఉంటున్నారు. కుమార్తెలకు వివాహాలై వారిళ్లకు వెళ్లిపోయారు. భర్త విశ్వనాథం మరణించడంతో ఆమె ఒంటరిగా ఉంటున్నది. చిన్న కుమార్తె కొడుకు ఉయ్‌కుమార్‌ను పెంచి పెద్దచేసింది. టెన్త్ పూర్తికాగానే డిప్లొమా కోర్సులో చేరి మధ్యలోనే వదిలేశాడు. మద్యం, గంజాయికి బానిసయ్యాడు. డబ్బుకోసం తరచూ వేధించేవాడు. 3 వేలు ఇవ్వాలని సోమవారం రాత్రి ఒత్తిడి చేశాడు. తన వద్ద లేవని చెప్పడంతో మద్యం మత్తులో ఉన్న ఉదయ్‌కుమార్ ఆమెపై దాడి చేయగా అక్కడికక్కడే మరణించింది. మంగళవారం ఉదయం పొరుగువారు ఇంట్లోకి వెళ్లి చూడగా అప్పటికే ఆమె విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించి ఉదయ్‌ని ప్రశ్నించారు. జారి పడిందని నమ్మించే ప్రయత్నం చేశాడు. అనుమానం వచ్చి నిలదీయడంతో అసలు విషయం చెప్పాడు. స్థానికులు.. చితకబాది పోలీసులకు అప్పగించారు.

3 వాగులు దాటి.. 3 గుట్టలు ఎక్కి

- 16 కిలోమీటర్లు నడిచి వెళ్లి వైద్యం అందించిన డీఎంహెచ్‌వో

ములుగు జిల్లా వాజేడు మండలం పెనుగోలు గుట్టపైకి డాక్టర్లతో కలిసి కాలినడకన వెళ్తున్న డీఎంహెచ్‌వో

వాజేడు, జూలై 16: ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రానికి 20 కిలోమీటర్ల దూరంలో గుట్టలపై ఉన్న పెనుగోలు గిరిజన గ్రామానికి మంగళవారం ములుగు డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య వైద్యసిబ్బందితో కలిసి వెళ్లారు. గుమ్మడిదొడ్డి గ్రామం నుంచి 3 వాగులు దాటి, 3 గుట్టలు ఎక్కి 16 కిలోమీటర్లు కాలినడకన వెళ్లారు. అక్కడ నివసిస్తున్న 10 కుటుంబాలకు చెందిన 39 మందికిపైగా ఉన్న గ్రామస్థులకు దోమతెరలు పంపిణీ చేశారు. వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆయన వెంట ఏఎంవో దుర్గారావు, వైద్యాధికారి మహేందర్, హెల్త్ అసిస్టెంట్ చిన్నవెంకటేశ్వర్లు, ఎక్స్‌రే ఆపరేటర్ లాకన్, ఆశ కార్యకర్త సమ్మక్క, గుమ్మడిదొడ్డి గ్రామస్థులు ఉన్నారు.

ఈ నెల 19న బ్రహ్మాండమైన విడుదల

ఈ రోజు సాయంత్రం గం. 5.28 ని.లకు అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

రాజధాని 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | జగదాంబ 70 ఎంఎం ఎ/సి - ఘట్‌కేసర్
మల్లికార్జున 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట | SVC ఈశ్వర్ 70 ఎంఎం ఎ/సి - అత్తాపూర్ | SVC సంగీత 70 ఎంఎం ఎ/సి - ఆర్.సి.పురం
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ | తాక్కూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ | SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్

PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పీవిఆర్ - మూసారంబాగ్
PVR ప్రిస్టిన్ ప్లైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్-గచ్చిబౌలి
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
INOX ఎం.పి.మాల్- కాచిగూడ
INOX సత్వనెక్సస్ మాల్స్ - కవాడీగూడ
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్
AMR ఎఎంఆర్- మౌలాలి
MOVIETIME ప్లాటినమ్-అమీర్‌పేట్
MOVIETIME ప్లైమాల్-సనత్‌నగర్
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి
Cinépolis లులు మాల్- కూకట్‌పల్లి
Cinépolis CCPL- మల్కాజ్‌గిరి
Cinépolis డి.ఎస్.ఎల్-ఉప్పల్
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ
మీరజ్ పినిమాస్ - చందానగర్
మీరజ్ పినిమాస్ - రాఘవేంద్ర- మల్కాజ్‌గిరి
మీరజ్ పినిమాస్ - లక్ష్మీకళ - మూసాపేట్
మీరజ్ పినిమాస్ - అపర్ణ పినిమాస్ - నల్లగండ్ల
మీరజ్ పినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ పినిమాస్ - ఐడిపిఎల్
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN పినీస్క్వేర్ - ఉప్పల్
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా
TIVOLI టివోలి - సికింద్రాబాద్
MULTIPLEX విజయలక్ష్మి - ఎల్‌బినగర్
ASIAN ప్రసాద్- ఎన్.టి.ఆర్.గార్డెన్స్
AMB ఎఎంబి - గచ్చిబౌలి
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్
ASIAN పినీస్క్వేర్ - కొంపల్లి
ASIAN పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ASIAN పినీమార్ట్- ఆర్.సి.పురం
ASIAN ఎం.జె.ఆర్ - నారపల్లి
GPK జిపిఆర్-కూకట్‌పల్లి

వరంగల్ జిల్లా: ఏషియన్ జెమిని కాంప్లెక్స్- వరంగల్, పివిఆర్ యస్2 పినిమాస్- వరంగల్, ఏషియన్ అశోక - హన్మకొండ, ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ, మైత్రి లక్ష్మి - మహబూబాబాద్, ఎస్‌వివిసి కృష్ణ - జనగాం, శాంతి 70 ఎ/సి- మల్రిపెడ
ఖమ్మం జిల్లా: వినోద 70 ఎ/సి- ఖమ్మం, పరమేశ్వర 70 ఎ/సి- కొత్తగూడెం, సాయిబాలాజీ - సత్తుపల్లి, బాలాజీ 70 ఎ/సి- సత్తుపల్లి, సీతారామ - మణుగూరు, లక్ష్మీశ్రీనివాస - అశ్వరావుపేట, వాసవి 70 ఎ/సి - వైరా
కరీంనగర్ జిల్లా: వెంకటేశ్వర - కరీంనగర్, ముక్తాఎ2 ఎ/సి - కరీంనగర్, SVC ప్రతిమా - కరీంనగర్, న్యూ అశోక - గోదావరిఖని, శ్రీనివాస 70 ఎ/సి- జగిత్యాల, కిన్నెర 70 ఎ/సి - కోరుట్ల
మహబూబ్‌నగర్ జిల్లా: శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్, ఎవిడి వెంకటాద్రి - మహబూబ్‌నగర్, పరమేశ్వర 70 ఎ/సి- షాద్‌నగర్, శ్రీనివాస 70 ఎ/సి- జగిత్యాల, SVC పినిమాస్ - గద్వాల, మైత్రిపార్థసారథి - కల్వకుర్తి, వెంటేశ్వర 70 ఎ/సి- ఆమనగల్
నల్గొండ జిల్లా: పివిఎన్ పినీమ్యాక్స్ - నల్గొండ, వెంకటేశ్వర - మిర్యాలగూడ, విట్రోస్ పినీప్లెక్స్- మిర్యాలగూడ, ఏషియన్ తిరుమల - సూర్యాపేట్, శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్, శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్, విష్ణురామ్ ఎ/సి - కోదాడ, వెంకటేశ్వరఎ/సి - కోదాడ
నిజామాబాద్ జిల్లా: పివిఆర్ వేణు- నిజామాబాద్, ఏషియన్ ఉషాప్రసాద్- నిజామాబాద్, దర్శన్ 70 ఎ/సి- కామారెడ్డి, పివిఆర్ జీవన్ రెడ్డి- ఆర్మూర్, వెంకటేశ్వర 70 ఎ/సి- బాన్సువాడ
ఆదిలాబాద్ జిల్లా: మహేశ్వరి- ఆదిలాబాద్, వెంకటేశ్వర- మంచిర్యాల, SVC జెమిని- మంచిర్యాల, కమల 70 ఎ/సి- భైంసా, పిక్చర్ హౌస్- ఆసిఫాబాద్
మెదక్ జిల్లా: SVC శ్రీనివాస- సిద్దిపేట, జ్యోతి 70 ఎ/సి- సదాశివపేట, తిరుమల70 ఎ/సి- గజ్వేల్
రంగారెడ్డి జిల్లా: లక్ష్మి 70 ఎ/సి- తాండూరు
రాయచూర్ జిల్లా: మీరజ్ పినీమాస్- రాయచూర్

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

UNANIMOUS EPIC BLOCKBUSTER

సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.30,6.00,9.30
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారకరామ ఎ/సి - కాచిగూడ 11.00,2.00,6.00,9.00
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 11.00,2.00,6.00,9.00
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.30,6.00,9.30 (3డి)
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.15,5.45,9.15
మహాలక్ష్మి 35 ఎ/సి - కొత్తపేట 11.05,2.45,6.30,10.10
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,2.15,6.00,9.15
ఏషియన్ ముకుంద - మేడ్చల్ 11.00,2.30,6.00,9.30
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 10.45,2.15,5.45,9.15
గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.00,2.15,6.00,9.30
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.15,6.00,9.15
అలంకార్ ఎ/సి - లంగర్‌హౌస్ 10.30,2.00,5.30,9.00
శ్రీసాయిరామ్ ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,6.30PM
భుజంగ 70 ఎ/సి - జీడిమెట్ల 11.00,2.15,6.15,9.30
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.30,6.00,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.15,5.45,9.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ హిందీ 3డి : 11.00PM తెలుగు 3డి : 2.15,6.00
తాక్కూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.30,6.00,9.30
రామకృష్ణ 70 ఎ/సి - అబిడ్స్ 11.15,2.30,6.00,9.30
నర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ 11.00,2.30,6.00,9.30
ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.30,6.00,9.30
స్వప్న 70 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.00,2.15,6.00,9.15
గణేష్ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్ 11.00,2.15,6.00,9.15
సెన్సేషన్ 70 ఎ/సి - ఖైరతాబాద్ (తెలుగు 3డి) 11.30,3.00,10.00
MYTHRI జగదాంబ - ఘట్‌కేసర్ తెలుగు 3డి: 2.45,10.15PM

AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 9.00,11.35,2.55,6.45,10.05,10.20 (హిందీ 2డి)1.05,10.25PM (తెలుగు 3D) 11.35,6.30PM
ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 9.00,11.40,3.10,7.00,7.15, 10.45 (తెలుగు 3డి) 10.30PM (హిందీ 2డి) 4.00PM
పినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 9.45,12.30,3.50,4.10,7.20 10.30 (తెలుగు 3D) 1.20PM
శివగంగ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15PM
ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్ 9.45,12.30,3.50,7.45,10.30 (తెలుగు 3D) 3.30,7.20PM
రాధిక - కాప్రా 9.45,12.50 4.25,7.25,10.50 (తెలుగు 3D) 1.20
జెపి పినిమా ఎ/సి - చందానగర్ 10.15,12.20,3.15,4.10,7.20,10.20, 10.30 (తెలుగు 3D)12.50,7.30PM
షా కాంప్లెక్స్ ఎ/సి- చింతల్ 11.00,2.15,6.00,9.45PM
పినీమార్ట్ - ఆర్.సి.పురం 10.25 12.40,12.50,3.25,7.30,10.25 ,10.35,(తెలుగు 3D)4.20 7.40
ఎం.జె.ఆర్ ఎ/సి - నారపల్లి 10.20,12.30,3.35,6.45,7.20, 10.20 (తెలుగు 3D) 1.00,10.30PM
ప్రసాద్ ఎ/సి - ఎన్.టి.ఆర్.గార్డెన్స్, (తెలుగు 3డి) 12.20,3.40,7.05, 10.30 (తెలుగు 2డి) 9.25,12.45,7.20 (హిందీ 2డి) 4.05.10.40PM
ఆర్.కె ఎ/సి - బంజారాహిల్స్, (తెలుగు 3డి) 11.00,2.45,6.30, 10.15 (హిందీ 2డి) 4.05PM
సెంట్రల్‌మాల్ ఎ/సి - పంజాగుట్ట (తెలుగు 2డి) 11.00,2.45,6.30, 10.15 (హిందీ 2డి) 3.30,7.15PM
ఇన్‌ఆర్బిట్‌మాల్ ఎ/సి - మాదాపూర్ (తెలుగు 3డి) 9.35,1.20,4.05, 7.25, 11.10 (హిందీ 2డి) 9.25,10.50
నెక్సస్ మాల్ ఎ/సి - కూకట్‌పల్లి (తెలుగు 3డి) 10.30,11.30,1.25,3.15, 7.00, 7.35,10.45 (హిందీ 2డి) 9.40,11.20
నెక్స్ గలేరియా - పంజాగుట్ట (తెలుగు 3డి) 9.35,1.20,7.25,11.10, (తెలుగు 2డి) 3.50,11.20 (హిందీ 2డి) 9.10,7.35,11.20
పివిఆర్ - ఎర్రమంజిల్ (4DX తెలుగు) (తెలుగు 3డి) 10.40,11.25,3.10,4.55, 6.55,10.40(హిందీ) 9.25.10.50PM
పీవిఆర్ ఎ/సి - మూసారంబాగ్ (తెలుగు 3డి) 9.35,1.20,4.05, 7.25,11.10(హిందీ) 11.15,10.50PM
ప్రిస్టిన్ ప్లైమ్ - గచ్చిబౌలి (తెలుగు 3డి) 11.30,3.15,3.45,6.30,7.00,10.45
ఐకాన్ - హైటెక్ సిటీ (తెలుగు 3డి) 10.00,12.50,4.05,4.30,7.05,10.50
ATRIUM మాల్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 3డి) 10.05,12.50,7.05, 10.50 (తెలుగు 2డి) 1.05,4.25PM
పివిఆర్ ఎస్2 ఎ/సి - మల్లాపూర్ (తెలుగు 3డి) 11.00,2.45,6.30, 10.15 (తెలుగు 2డి) 3.30,7.15PM
లులు మాల్ - కూకట్‌పల్లి 9.10 12.35, 4.10,7.45,11.20 (హిందీ 3డి) 7.35
CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి 12.55,7.40 (తెలుగు 3డి) 9.10, 12.35, 4.10,7.45,11.20 (హిందీ 3డి) 10.00,11.00PM
డి.ఎస్.ఎల్ - ఉప్పల్ 12.55 7.40 (తెలుగు 3డి) 9.10, 12.35, 4.10,7.45,11.20 (హిందీ 3డి) 10.45,10.50PM
మంత్రామాల్ ఎ/సి - అత్తాపూర్ 9.10,12.35,4.10,7.45, 11.20 (తెలుగు 3డి) 9.10, 12.35,4.10, 7.45,11.20 (హిందీ 3డి) 10.15, 7.25,11.00PM
సుధ ఎ/సి - శాలిబండ (తెలుగు 3డి) 9.10,12.35,4.10,7.45, 11.20 (హిందీ 3డి) 1.10,4.50,11.10
మీరజ్ పినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ (తెలుగు 3డి) 11.40,2.40,6.20, 10.40 (తెలుగు 2డి) 3.40,7.20PM
మీరజ్ పినిమాస్ - ఐడిపిఎల్ (తెలుగు 3డి) 11.40,2.40,6.20, 10.40 (తెలుగు 2డి) 3.40,7.20PM
మీరజ్ పినిమాస్ - చందానగర్ (తెలుగు 3డి) 11.40,2.40,6.20, 10.40 (తెలుగు 2డి) 3.40,7.20PM
రాఘవేంద్ర ఎ/సి - మల్కాజ్‌గిరి (తెలుగు 3డి) 11.20,3.00,6.40, 10.20 (తెలుగు 2డి) 4.00PM
లక్ష్మీకళ సంగీత - మియాపూర్ (తెలుగు 3డి) 11.20,3.00,6.40, 10.20 (తెలుగు 2డి) 4.00PM
ఐనాక్స్ ఎ/సి - బంజారాహిల్స్ (తెలుగు 2డి) 11.00,12.30,4.15, 6.55,10.40(హిందీ 2డి)10.30PM
జి.ఎస్.ఎమ్ ఎ/సి - మదీనాగూడ (తెలుగు 2డి) 10.30,2.10, 3.20,5.55,7.00,9.40,10.40 (తెలుగు 2డి) 10.20,10.30PM (హిందీ 2డి) 10.20,10.30PM
ఎం.పి.మాల్ ఎ/సి - కాచిగూడ (తెలుగు 2డి) 1.50,3.00,10.30 (తెలుగు 2డి) 10.20PM (హిందీ 2డి) 11.15,6.45PM
సత్వనెక్సస్ మాల్స్ - కవాడీగూడ (తెలుగు 2డి) 10.45,2.30,6.15,10.00, (హిందీ 2డి) 10.10,4.25,10.40
అశోక మాల్ - వై.జంక్షన్ (తెలుగు 2డి) 10.45,2.30,3.20,6.15,10.00,10.40
ఎఎంఆర్ - మౌలాలి (తెలుగు 2డి) 9.00,11.15,2.45,6.15,9.45 (తెలుగు 3డి) 10.00,10.30,1.30,5.00,8.30 11.55(హిందీ 2డి) 12.45,7.45
ప్లాటినమ్ - అమీర్‌పేట్ (తెలుగు 2డి) 12.30,7.30 (తెలుగు 3డి) 10.00,3.30,7.00,10.30 (హిందీ 2డి) 6.30PM
ప్లాటినమ్ ఎ/సి - గచ్చిబౌలి (తెలుగు 2డి) 9.00,4.00,10.45 (తెలుగు 3డి)12.00,3.30,7.00, 10.30 (హిందీ 2డి) 3.00PM
ప్లైమాల్ - సనత్‌నగర్ (తెలుగు 3డి) 10.00,3.30,7.00,10.30 (హిందీ 2డి) 9.30,7.30PM
పినీ స్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 9.15,12.20,12.45,3.15,4.10,7.20, 10.20,10.30 (తెలుగు 3D) 7.30
లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.00,2.30,6.15,9.30 (తెలుగు 3D) 2.45,9.30
టివోలి - సికింద్రాబాద్ 9.00,12.20 3.50,7.20,10.50 (తెలుగు 3డి) 4.20 (హిందీ 3డి) 1.15,4.45,10.30 (హిందీ 2డి) 1.15,4.45,10.30
విజయలక్ష్మి ఎ/సి - ఎల్‌బినగర్ 12.00,4.00,7.30 (తెలుగు 3D) 11.00,2.45,6.30,10.15
జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి (హిందీ 2డి) 10.20,10.30PM
అపర్ణ పినిమాస్ ఎ/సి - నల్లగండ్ల (హిందీ 2డి) 11.15PM

GLOBAL CINEMAS LLP

BLOCKBUSTER నేడే చూడండి


LYCA PRODUCTIONS SUBASKARAN PRESENTS
ULAGANAYAGAN KAMAL HAASAN IN SHANKAR'S
భారతీయుడు II
ZERO TOLERANCE